
రెంజల్‌లో మోదీ దిష్టిబొమ్మతో రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


బోధన్ పట్టణంలో..


వర్నిలో..


మాణిక్‌భండార్‌లో మోదీ దిష్టిబొమ్మతో ధర్నా..

# కవిత అక్రమ అరెస్టుపై ఆగ్రహం

- జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, దిష్టిబొమ్మల దహనం..
- ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా జిల్లాలో శనివారం ఆందోళనలు మిన్నంటాయి. బీఆర్‌ఎస్ శ్రేణులు ధర్నాలు నిర్వహించి మోదీ, ఈడీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. కవిత అరెస్టును ఖండిస్తూ ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నగరంలోని ధర్నా చౌక్‌లో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు డిచ్‌పల్లికి తరలివచ్చి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో మోదీ, ఈడీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఆయా మండలకేంద్రాల్లో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. దిష్టిబొమ్మలను దహనం చేశారు.

–నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 16


కోటగిరిలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ఆర్మూర్‌లో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు


రుద్రూర్‌లో..

## బీఆర్‌ఎస్‌ను బలహీనపర్చడానికే..

### మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్

డిచ్‌పల్లి, మార్చి 16 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను బలహీనపర్చడానికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేయించిందని మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ అన్నారు. ఆమె అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్, బీఆర్‌ఎస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బకొట్టడానికి బీజేపీ కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. సుప్రీంకోర్టులో కేసు నడుస్తుండగానే అరెస్టు చేయడం అన్యాయమని, కవిత నిర్దోషిగా బయటికి వస్తారని పేర్కొన్నారు.


చందూర్‌లో మోదీ, ఈడీ డౌన్‌డౌన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నాయకులు


పోతంగల్‌లో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## సంక్షిప్తంగా..

- **నూతన కమిటీ ఎన్నిక..** జక్రాన్‌పల్లి, మార్చి 16 : మండలంలోని తొర్లికొండ వేంకటేశ్వర ఆలయ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కాటిపల్లి సాయిరెడ్డి, వైస్‌చైర్మన్‌గా పుష్పక్, సెక్రటరీగా గాదేపల్లి గంగారాం, క్యాషియర్‌గా సంతోష్ ఎన్నికయ్యారు.
- **రుద్రూర్ ఎస్సైగా అప్పారావు..** రుద్రూర్, మార్చి16: రుద్రూర్ ఎస్సైగా అప్పారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన అదిలాబాద్ నుంచి బదిలీపై వచ్చారు.
- **భావనా శతకధారణ..** సారంగాపూర్, మార్చి 16 : రూరల్ మండలంలోని సారంగాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని చాడా లలితా దేవి రచించిన భావనాశత ధారణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది విద్యార్థులు 40 నిమిషాల్లోనే చదివి అబ్బురపరిచారు. అనంతరం హెచ్‌ఎం మనోహరస్వామి ఆధ్వర్యంలో లలితాదేవిని ఘనంగా సన్మానించారు.
- **క్రీడా దుస్తుల అందజేత..** జక్రాన్‌పల్లి, మార్చి 16: మండలంలోని కలిగోట్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు కొత్తూరు వేణుగౌడ్ శనివారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనను హెచ్‌ఎం పురుషోత్తమాచారి, ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.
- **మున్నూరుకాపుల ధన్యవాదాలు..** ఖలీల్‌వాడి, మార్చి 16 : మున్నూరుకాపు కార్పొరేషన్ ప్రకటనపై సంఘ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. నగరంలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.
- **చెప్పుల దుకాణంలో అగ్నిప్రమాదం..** వినాయక్‌నగర్, మార్చి 16: నగరంలోని నెహ్రూపార్క్ వద్ద ఉన్న ఓ చెప్పుల దుకాణం మూడో అంతస్తులో శనివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ఈదురు గాలులకు మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని చుట్టుపక్కల షాపులకు మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు.


ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న సీపీ కల్మేశ్వర్

## నగరంలో సీపీ పర్యటన -పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలపై సూచనలు

వినాయక్‌నగర్, మార్చి 16: నగరంలో సీపీ కల్మేశ్వర్ శనివారం పర్యటించారు. బస్టాండ్, రైల్వేస్టేషన్ తదితర రద్దీ ప్రాంతాల్లో తిరుగుతూ పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలపై సూచనలు చేశారు. ఆయన వెంట ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి, ఆర్టీసీ, రైల్వే అధికారులు, ఎస్‌బీ సీఐ శ్రీశైలం, వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్ బాబు ఉన్నారు.

## ఐఎంఏ సొసైటీ కో-చైర్మన్‌గా డాక్టర్ విశాల్



ఖలీల్‌వాడి, మార్చి 16: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సొసైటీ కమిటీ కో–చైర్మన్‌గా నగరానికి చెందిన డాక్టర్ విశాల్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర కాశీప్రసాద్ శనివారం ఒక ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా విశాల్‌ను పలువురు అభినందించారు.



హ్యుందాయ్ క్రెటా న్యూ ఎన్‌లైన్ మోడల్ కారును నగరంలోని ప్రకాశ్ హ్యుందాయ్ షోరూంలో శనివారం ఆవిష్కరించారు. డైనమిక్ ఎస్‌యూవీ ఎన్–8, ఎన్–10 వేరియంట్లలో స్పోర్ట్స్ ఫన్ డ్రైవింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో అందుబాటులో ఉందని సీఈవో నల్ల ప్రతిహాస్‌రెడ్డి తెలిపారు.

–ఖలీల్‌వాడి, మార్చి 16

## సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌గా జిల్లా బాలికల జట్టు

కంఠేశ్వర్, మార్చి 16: ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా బాలికల జట్టు విజయం సాధించింది. ఫైనల్‌లో అదిలాబాద్ జట్టుపై 11–0 తేడాతో గెలిచి చాంపియన్‌గా నిలిచింది. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్‌యాదవ్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శోభన్‌బాబు చేతల మీదుగా బంగారు పతకాలు, ట్రోఫీని అందుకున్నారని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, గంగా మోహన్ తెలిపారు. సుద్దపల్లి గురుకులానికి చెందిన గంగోత్రి ప్రత్యేక బహుమతిని సొంతం చేసుకున్నది.



ట్రోఫీతో బాలికల జట్టు సభ్యులు

## లోక్ అదాలత్‌లో 819 కేసుల పరిష్కారం


కేసులు పరిశీలిస్తున్న ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.రవికుమార్

శక్కర్‌నగర్, మార్చి 16: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా బోధన్ న్యాయస్థానంలో నాలుగు బెంచీలలో 819 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కేసుల వివరాలను బోధన్ న్యాయసేవా సంస్థ సిబ్బంది గణేశ్, తులసి వెల్లడించారు. మొదటి బెంచ్‌లో ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.రవి కుమార్, సభ్యులు న్యాయవాది డాక్టర్ మధుసింగ్ ద్వారా సివిల్ కేసులు 8, బ్యాంక్ కేసులు 41 పరిష్కారం అయ్యాయి. రెండో బెంచ్ సీనియర్ సివిల్ జడ్జి అజయ్‌కుమార్, సభ్యులు సీనియర్ న్యాయవాది మారుతీ రావు ఖన్నా ద్వారా సివిల్ కేసులు రెండు, మూడో బెంచ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.పూజిత, సభ్యులు న్యాయవాది సీహెచ్‌వీ హన్మంత్‌రావు ద్వారా సివిల్ కేసులు 13, క్రిమినల్ కేసులు 652 పరిష్కారం అయ్యాయి. నాలుగో బెంచ్ అదనపు ప్రథమశ్రేణి న్యాయమూర్తి సాయి శివ, సభ్యులు న్యాయవాది జి.కల్యాణి ద్వారా 103 క్రిమినల్ కేసులు పరిష్కారం అయ్యాయి.

## ఎస్సీ వర్గీకరణపై కేంద్రం నిర్లక్ష్యం

శక్కర్‌నగర్, మార్చి 16: ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు అన్నారు. ఈనెల 19న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మాదిగ, మాదిగ ఉపకులాల సదస్సు పోస్టర్లను వారు శనివారం బోధన్ పట్టణంలోని వీరేశలింగం పార్కులో ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షుడు బెల్లిడిగ సుధాకర్, ఈరపురం పోశెట్టి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్‌లో నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని కోరారు. నాయకులు మల్లెపూల రమణ, పెరవల్లి హృదయరంజన్, అధికార ప్రతినిధి పెద్దింటి సురేశ్, ఉపాధ్యక్షుడు ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి


గణిత ప్రయోగశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ఎడపల్లి, మార్చి 16: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎడపల్లి మండలం ఏఆర్పీ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ప్రయోగశాలను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. పూర్వ విద్యార్థి ఎడమకంటి కృష్ణారెడ్డి ఏఆర్పీ స్కూల్‌లో చదివి అమెరికాలో ఉన్నత చదువులు చదివి, అక్కడే సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిర పడ్డారని, తాను చదివిన స్కూల్‌కు ఏదైనా చేయాలనే ఉద్దేశంతో రూ.80 వేలు వెచ్చించి గణిత ప్రయోగశాలకు కావాల్సిన ప్రయోగ పరికరాలను అందించారు. కృష్ణారెడ్డిని ఎమ్మెల్యే, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. పూర్వ విద్యార్థి కృష్ణారెడ్డి తల్లిదండ్రులు వెంకట్‌రెడ్డి తిరుపతమ్మ హాజరయ్యారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితా యాదవ్, మండల నాయకులు పులి శ్రీనివాస్, బంజ కామప్ప, ప్రిన్సిపాల్ రమేశ్ పాల్గొన్నారు.

### సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

నవీపేట(రెంజల్), మార్చి 16: రైతులు సాగునీటిని వృథా చేయకుండా నిజాంసాగర్ చివరి ఆయకట్టుకు నీరందేలా పొదుపుగా వాడుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి రైతులను కోరారు. శనివారం నవీపేట మండలం జన్నేపల్లిలో రూ.8లక్షల 20వేలతో చేపట్టనున్న మాటు కాలువ మరమ్మతు పనులకు భూమిపూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## 'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

శక్కర్‌నగర్/ బాల్కొండ/ ఆర్మూర్‌టౌన్/ధర్పల్లి, మార్చి 16:బోధన్, సాలూరా మండలాలతో పాటు బోధన్ పట్టణంలో పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో నాగనాథ్ వెల్లడించారు. ఈనెల 18న పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా శనివారం ఆయన బోధన్‌లో పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. బోధన్‌లో 10 పరీక్షా కేంద్రాలు, సాలూరా మండల కేంద్రంలో ఒక పరీక్షా కేంద్రం, బోధన్ మండలంలోని అమ్దాపూర్, పెంటాకుర్దు గ్రామాల్లో ఒక్కో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో కేంద్రానికి ఒక్కో చీఫ్ సూపరింటెండెంట్, ఒక్కో డిపార్ట్‌మెంటల్ అధికారితోపాటు సుమారు 200 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారు. ఉమ్మడి బాల్కొండ మండలంలో 25 పాఠశాలల నుంచి 1099 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వీరిలో 916 మంది ప్రభుత్వ విద్యార్థులు, 183 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు.

ఉమ్మడి బాల్కొండ మండలంలోని ఎనిమిది పరీక్షా కేంద్రాలకు ఎనిమిది మంది చీఫ్ సూపరింటెండెంట్లు, ఎనిమిది మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ముగ్గురు సెంటర్ కస్టోడియన్లను నియమించామని, 64 మంది ఇన్విజిలెటర్లను నియమించామని మండల విద్యాధికారి రాజేశ్వర్ తెలిపారు. ఆర్మూర్ మండలంలో 14 పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లు చేశామని ఎంఈవో రాజగంగారాం తెలిపారు. 125 మంది ఇన్విజిలేటర్లు, 14 మంది సిట్టింగ్ స్క్వాడ్స్, 14 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను నియమించామని అన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ధర్పల్లి ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

ధర్పల్లి ఆదర్శ పాఠశాలలో ఏ, బీ కేంద్రాలతోపాటు దుబ్బాక, రామడుగు జడ్పీ హైస్కూళ్లలో సెంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండలంలో మొత్తం 460 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని వివరించారు.

## రైతుల ధర్నాతో కదిలిన వ్యవసాయ అధికారులు


కోటగిరి గ్రోమోర్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న ఏడీఏ వీరస్వామి

కోటగిరి, మార్చి 16: మండల కేంద్రంలోని గ్రోమోర్ ఆధ్వర్యంలో విక్రయించిన విత్తనాలు నాసిరకంగా ఉన్నాయని రైతులు శుక్రవారం ధర్నా చేసిన విషయం తెలిసిందే.. విషయం తెలుసుకున్న వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించారు. ఏడీఏ వీరస్వామి శనివారం గ్రోమోర్ కేంద్రానికి వెళ్లి రికార్డులను తనిఖీ చేశారు. సీడ్స్‌కు సంబంధించిన బిల్లులను పరిశీలించారు. రైతులు ఆరోపిస్తున్న విత్తనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతోపాటు లైసెన్సును తీసుకురావాలని గ్రోమోర్ నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం స్థానిక అధికారులతో కలిసి పంటలను పరిశీలించారు. రైతులు నష్టపోకుండా న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. కోటగిరి ఏవో శ్రీనివాసరావు, ఏఈవోలు హస్మా, గౌస్, సందీప్, రైతులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ


కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి,

మాక్లూర్, మార్చి 16: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ మాస్త ప్రభాకర్, తహసీల్దార్ షబ్బీర్, ఎంపీడీవో జయక్రాంతి, ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో మూడిండ్లలో చోరీ

ఆర్మూర్‌టౌన్,మార్చి16: పెర్కిట్‌లోని 21, 22 వార్డుల్లో శుక్రవారం రాత్రి మూడిండ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. 21వ వార్డులో అబ్దుల్ నాయిముద్దీన్ ఇంట్లో చొరబడి పది తులాల బంగారం, రూ.రెండు లక్షలు దొంగిలించారు. అబ్దుల్ నాయిముద్దీన్ దుబాయ్‌లో ఉండడంతో ఆయన భార్య తల్లిగారింటికి వెళ్లింది. ఇంటి తాళం పగలగొట్టి సొత్తును దొంగిలించారు. 22వ వార్డులో షబానా బేగం ఇంట్లో తులం బంగారం, రూ.80వేల నగదు చోరీకి పాల్పడ్డారు. షబానా బేగం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి కుటుంబ సభ్యులతో వెళ్లగా రాత్రి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. అదే వార్డులో చిలక గంగుబాయి ఇంటి తాళం ధ్వంసం చేసి చోరీ చేసేందుకు ప్రయత్నించారు. శబ్దం రావడంతో పక్కనే నివాసముంటున్న వారు కేకలు వేయడంతో దొంగలు పారిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో రవి కుమార్ తెలిపారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

సారంగాపూర్, మార్చి 16 : రూరల్ మండలంలోని అశోక్‌ఫారం గ్రామంలో వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం సంక్షేమ రామాయణ హోమం, రథోత్సవం, బలిహరణం, పల్లకీసేవ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా స్వామివారిని దర్శించుకున్నారు. వేడుకల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి

నందిపేట్, మార్చి 16: అయిలాపూర్ గ్రామానికి చెందిన సురకత్తుల హరీశ్ (22) చెరువులోకి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటమునిగి మృతి చెందినట్లు ఎస్సై రాహుల్ శనివారం తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. హరీశ్ గ్రామ శివారులోని కొరకుంట్ల చెరువులోకి చేపల వేటకు శుక్రవారం వెళ్లాడు. తిరిగి ఇంటికి రాలేదు. చెరువులో శనివారం మృతదేహం లభ్యమైంది. హరీశ్ చిన్న వయస్సులోనే తల్లిదండ్రులు మృతి చెందారు. బాబాయి సురకత్తుల పోశెట్టి వద్ద ఉంటున్నాడు. బాబాయి పోశెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## సంక్షిప్తంగా..

- **క్షీరాభిషేకం–**భీమ్‌గల్, మార్చి16: మండలంలోని సికింద్రాపూర్‌లో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించినందుకు మహిళలు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మహిళలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.
- **20న తైబజార్ వేలం –** వేల్పూర్, మార్చి 16: వేల్పూర్ గ్రామపంచాయతీ 2024–25 సంవత్సరానికి గాను తైబజార్ వేలం ఈ నెల 20న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు జీపీ కార్యదర్శి వినోద్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
- **ఇంటి పన్నుల వసూలు –** ఏర్గట్ల, మార్చి 16: ఇంటి పన్నుల వసూలుకు ఏర్గట్లలో ఎంపీవో శివచరణ్ ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రూ.లక్ష అరవై వేలు వసూలు చేశారు. పంచాయతీ కార్యదర్శులు జాకీర్, భోజన్న, శ్రీకాంత్, భార్గవ్, రవి, రాకేశ్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.
- **అభివృద్ధి పనులు ప్రారంభం –** కమ్మర్‌పల్లి, మార్చి 16: ఉప్లూర్‌లో శనివారం రూ.20 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీలు, సీసీ రోడ్ల పనులను ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో ఈ పనులను చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పిప్పెర అనిల్, టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకల రవి, డీసీసీ అధికార ప్రతినిధి తిప్పిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
- **విద్యార్థులకు పండ్లరసం పంపిణీ–** మోర్తాడ్, మార్చి16: గాండ్లపేట్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్లరసాన్ని మోర్తాడ్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మనోహర్, ప్రధానోపాధ్యాయురాలు మంజులరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **ఉన్నతస్థాయికి ఎదగాలి**
  ఏర్గట్ల, మార్చి 16: విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలను గౌరవించాలని, భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడేలా ఉన్నతస్థాయికి ఎదగాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ట్రైనర్లు వజ్జ మహేందర్, నవనీత, వినోద్‌ను ఉపాధ్యాయులు, కేజీబీవీ ఉపాధ్యాయినులు సన్మానించారు.
- **విద్యార్థులకు అల్పాహారం**
  మోర్తాడ్, మార్చి16: శెట్‌పల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కరణట్రస్ట్ ఆధ్వర్యంలో 28 రోజులపాటు అల్పాహారాన్ని అందజేశారు. చివరి రోజు శనివారం అల్పాహారాన్ని అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ మహేశ్, హెచ్‌ఎం వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

COACHING
★గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, & TET, DSC అభ్యర్థులకు 17–03–24 (ఆదివారం) నాడు 10am 1.00 pm ఉచిత MOCK టెస్ట్ నిర్వహించబడును. Cont: Success Sutra coaching centre, Kanteshwar bypass Nzb. Cell: 9392913077
NTZ-324528

WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్ : 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE
General public are hereby informed that my client **M/s. Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Palthya Ramesh** Palthya Ramulu, Aged 37 Yrs, Occ: Business, R/o.H.No.1-32, Shankoora Village, Varni Mandal, Nizamabad District (Borrower/Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property. Hence this Notice.
SCHEDULE OF THE PROPERTY
The Existing RCC Roofed House bearing G.P.No.1-32, Assessment No.52, admeasuring total plot area 52'-0" X 65'-0" = 3380 Sq.fts equal to 375.55 Sq.Yds or 314.00 Sq.Mtrs, out of which RCC Roofed Plinth area 450.00 Sq.fts situated at Shankora Village of Varni Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Shankora, under the jurisdiction of Regn. Sub Dist Bodhan and Dist.Regn. Nizamabad (Subject matter of the Regd.Gift (Settlement) Deed Sale No.8653/2023 Dtd.29.12.2023 SRO Bodhan)
Bounded by: **East:** House of Rekhya, **West:** G.P.Road, **North:** Open place of Mothiram, **South:** Open Place of P.Peerya
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

VIJAY HIGH SCHOOL
(Recognised by the Govt. of T.S.)
Mubaraknagar, NIZAMABAD - (T.S)
Ph.No. 8885546887
WALK - IN - INTERVIEW
Trained graduates & Post graduates who can handle **English, Maths, Phy.Science, Bio.Science, Social Studies** and **Computer** subjects, fluent in English to teach for Primary & High School classes and also **Telugu** and **Hindi** pandits for High School classes are requested to attend the walk-in-interview on **24-03-2024** (Sunday) between **10.00 AM** and **2.00 PM** in the school premises along with **original** testimonials.
Contact: 9848868089, 9848868064, 9848868086 -Dr. Amrutha Latha, Secretary